# ప్రజా ముచ్చట
తెలుగు దినపత్రిక
మా ప్రతీ అక్షరం – ప్రజల ముచ్చటే



ప్రజా ముచ్చట
తెలుగు దిన పత్రిక
విలేకర్లు కావలెను
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఆర్.సి. ఇంఛార్జ్‌లు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
అనుభవం, ఆసక్తిగలవారు
99086 89674 లో
సంప్రదించగలరు



హైదరాబాద్ | ఆదివారం-20-04-2025 | ఎడిటర్: పండ్ల నాగరాజు | పేజీలు: 4 వెల: 1


## మైనార్టీలను రక్షించే బాధ్యత తాత్కాలిక ప్రభుత్వంపై ఉంది

- దివాజ్‌పుర్‌కు చెందిన భబేష్ చంద్ర రాయ్ కిడ్నాప్, హత్య
- ఈ హత్య తమను ఎంతగానో కలిచివేసిందన్న భారత్
- బంగ్లాదేశ్‌లో హిందూ నేత హత్యపై తీవ్రంగా స్పందించిన భారత్



బంగ్లాదేశ్‌లో హిందూ నాయకుడు భబేష్ చంద్ర రాయ్ హత్యకు గురయ్యారు. దుండగులు ఆయనను కిడ్నాప్ చేసి, హత్య చేశారు. ఈ ఘటనపై భారత్ తీవ్రంగా స్పందించింది. భబేష్ చంద్ర రాయ్ కిడ్నాప్, హత్య తమ దృష్టికి వచ్చిందని, ఇది తమను ఎంతగానో కలిచివేసిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. తాత్కాలిక ప్రభుత్వ పాలనలో హిందూ మైనార్టీలపై జరుగుతోన్న దాడుల్లో ఇది మరొక ఘటన అని పేర్కొన్నారు. గతంలో ఇలాంటి దాడులకు పాల్పడినవారు ఎలాంటి శిక్ష లేకుండా స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వివక్ష లేకుండా మైనార్టీలను రక్షించే బాధ్యత తాత్కాలిక ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. భబేష్ చంద్ర రాయ్ ఉత్తర బంగ్లాదేశ్‌లోని దివాజ్‌పుర్‌కు చెందిన హిందూ మైనార్టీ నేత. గురువారం సాయంత్రం ఆయనకు ఫోన్ కాల్ రాగా, తాను ఇంట్లోనే ఉన్నట్లు చెప్పారు. ఆ తర్వాత నలుగురు వ్యక్తులు ఇంటికి వచ్చి ఆయనను బలవంతంగా లాక్కెళ్లారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా, నరబరి గ్రామంలో తీవ్ర గాయాలతో కనిపించారు. ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు.

## మంత్రి పొంగులేటికి తప్పిన ప్రమాదం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రమాదం తప్పింది. శనివారం నాడు భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సు కోసం నాగర్‌కర్నూల్ జిల్లాకు మంత్రి పొంగులేటి, ఎంపీ మల్లు రవి, సంపత్‌కుమార్ హెలికాప్టర్‌లో వెళ్లారు. కలెక్టరేట్ ప్రాంగణంలో హెలికాప్టర్ ల్యాండింగ్ చేస్తున్న క్రమంలో సిగ్నల్ కోసం బుల్లెట్ ఫైర్ చేయడంతో కింద ఉన్న గడ్డిపై పడి అగ్నిప్రమాదం సంభవించింది. పోలీసులు, ఫైర్ సిబ్బంది వెంటనే అప్రమత్తమై మంటలను ఆర్పివేశారు. దీంతో మంత్రి పొంగులేటితో పాటు కాంగ్రెస్ నేతలకు ప్రమాదం తప్పింది. దాంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.






## ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు

- తెలంగాణ ఓవర్సీస్ మాన్పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) జపాన్లోని రెండు ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు
- తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ
- ముఖ్యమంత్రి రేవంత్ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కంపెనీల ప్రతినిధులు ఈ ఒప్పందాలపై సంతకాలు
- జపాన్లో తెలుగు ప్రవాసులతో రేవంత్
- ప్రపంచంతోనే తెలంగాణ పోటీ

తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను విస్తరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. కార్మిక ఉపాధి శిక్షణ శాఖ అధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మాన్పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) జపాన్లోని రెండు ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ ఒప్పందాలు ) కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కంపెనీల ప్రతినిధులు ఈ ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందాల ద్వారా, రాబోయే 1-2 సంవత్సరాల్లో జపాన్లోని వివిధ రంగాల్లో 500 ఉద్యోగ అవకాశాలు తెలంగాణ యువతకు అందుబాటులోకి రానున్నాయి. వీటిలో ఆరోగ్య సంరక్షణ రంగంలో 200 ఇంజనీరింగ్ (ఆటోమోటివ్, మెకానికల్, ఐటీ) రంగంలో 100, ఆతిథ్య రంగంలో 100, నిర్మాణ రంగం (సివిల్, భవన నిర్మాణం, పరికరాల నిర్వహణ)లో 100 ఉద్యోగాలు ఉన్నాయి. నియామకాల్లో ప్రసిద్ధి చెందిన సంస్థ. అలాగే, రాజ్ గ్రూప్, జపాన్లోని ప్రముఖ నర్సింగ్ కేర్ సంస్థ సుకూయి కార్పొరేషన్తో కలిసి, సంరక్షకుల (కేర్ టేకర్స్) శిక్షణ, నియామకాలలో తో ఇప్పటికి సహకరిస్తోంది. తాజా ఒప్పందంతో ఈ భాగస్వామ్యం ఆరోగ్యేతర రంగాలకు కూడా విస్తరించనుంది. ఈ ఒప్పందాలు రాష్ట్ర ప్రభుత్వం యువతకు నైపుణ్య శిక్షణతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలను అందించే లక్ష్యాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయి. తెలంగాణకు పరిశ్రమలు రావాలి. పెట్టుబడులు పెరగాలి. తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంచాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధించడానికి ప్రవాసులు ఎవరికి చేతనైనంత వారు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. జపాన్ దేశ పర్యటనలో భాగంగా టోక్యో నగరంలో 'జపాన్ తెలుగు సమాఖ్య' ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి గారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

## 77 లక్షల విలువ గల 454 సెల్ ఫోన్లు అందజేత...





కాకినాడ జిల్లా కాకినాడ ఏప్రిల్ 19: -వివిధ కారణాల రీత్యా దొంగలించబడిన లేదా పోగొట్టుకున్న 454 సెల్ ఫోన్లను కాకినాడ జిల్లా పోలీసులు రికవరీ చేసి తిరిగి వాటిని ఆ సెల్ఫోన్ బాధితులకు కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ అందజేశారు. 77 లక్షల 18 వేలకు పైగా విలువ గల 454 సెల్ ఫోన్లను కాకినాడలోని జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశంలో ఆ సెల్ఫోన్ బాధితులకు శనివారం అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ ప్రస్తుతం 9వ విడతగా 454 సెల్ ఫోన్లతో కలిపి మొత్తం 2551 సెల్ ఫోనలను రికవరీ చేసామని మరో నెలలో మరో 600 వరకు సెల్ ఫోన్ అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దొంగలించబడిన లేదా పోగొట్టుకున్న సెల్ఫోన్ల ఫిర్యాదు కోసం మోబి ట్రాక్ కాకినాడ పోలీస్ సేవలను ఉపయోగించుకోవడానికి 9490617852 అనే నెంబర్కు వాట్సాప్లో హాయ్ లేదా హలో అని మెసేజ్ పంపాలని అలా మెసేజ్ ఇచ్చిన తర్వాత వారికి లింకు వస్తుందని ఆ లింకు నందు పూర్తి వివరాలు నమోదు చేసి ఈ సేవలను ఉపయోగించుకోవాలని ఎస్పీ సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన %జజు×=% వెబ్సైట్ %ఱ్టజూం://షషష.ఎవఱతీ.స్త్రశీజ.ఱఅ%లో ఫిర్యాదు కొరకు నమోదు చేసుకోనే అవకాశం ఉందన్నారు. అలాగే సైబర్ మోసాల నుండి రక్షణ కోసం వీడియో కాల్స్, ఫోన్ కాల్సకు స్పందించవద్దని సైబర్ నేరగాళ్ళ మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా సమీపంలో గల పోలీస్ స్టేషన్కు సంప్రదించాలన్నారు. విహారయాత్రలకు, ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు ఇంటికి తాళం వేసుకొని వెళ్లాలని ఆ తర్వాత సంబధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. తద్వారా దొంగతనాల అరికట్టేందుకు వీలు కలుగుతుందన్నారు. పోలీసులు సేవలను వినియోగించుకొని నేరాలకు, దొంగతనాలు అడ్డుకట్ట వేయటానికి ప్రజలంతా సహకరించాలని జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ కోరారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి ఎంజేవి భాస్కరరావు, ఏఆర్ శ్రీనివాసరావు, కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్, ఎస్బి డిఎస్పి సిహెచ్ శ్రీరామ కోటేశ్వరరావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ పి ఈశ్వరుడు, పోలీస్ కంట్రోల్ రూం ఇన్స్పెక్టర్ సన్యాసిరావు, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ టీ క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మే 20న కార్మికుల సమ్మెకు బీఆర్ఎస్ మద్దతు

- కార్మికుల పట్ల కేంద్రం వైఖరి దుర్మార్గంగా ఉందని వ్యాఖ్య
- బీజేపీ మొదటి నుంచి కార్మిక వ్యతిరేక పార్టీ అని ఆరోపణ
- రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారన్న హరీశ్ రావు




కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20వ తేదీన దేశవ్యాప్త కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు బీఆర్ఎస్ సీనియర్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు స్పష్టం చేశారు. నేడు సిద్దిపేటలో కార్మిక సంఘాలు నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ, కార్మికుల పట్ల కేంద్రం ప్రభుత్వ వైఖరి దుర్మార్గంగా ఉందని విమర్శించారు. బీజేపీ మొదటి నుంచి కార్మిక వ్యతిరేక పార్టీ అని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కనీసం ఆసుపత్రుల్లో కూడా మందులు అందుబాటులో లేవని ఆయన ఆరోపించారు. ఈఎస్ఐ ఆసుపత్రి పరిస్థితి మరింత దారుణంగా ఉందని అన్నారు.

## బీజేపీని గెలిపించేందుకు కేటీఆర్ తాపత్రయపడుతున్నారు

- కవిత కోసం కేటీఆర్ బీజేపీకి ఊడిగం చేస్తున్నారని వ్యాఖ్య
- బీఆర్ఎస్ హయాంలో పాలకులు సొంత ప్రయోజనాలకే పెద్ద పీట వేశారని వ్యాఖ్య
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



# మేడే వేడుకలు విజయవంతం చేయాలి...



**- ఐఎన్టీయుసి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య గౌడ్**

హుజూర్ నగర్,ప్రజా ముచ్చట:మేడే వేడుకలు విజయవంతం చేయాలని ఐఎన్టీయుసి హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య కోరారు.శనివారం నేరేడుచర్ల పట్టణంలో అడ్డ కూలిల సెంటర్ నందు ఐఎన్టీయుసి అనుబంధ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నన్నేపంగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఎన్టీయుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య మాట్లాడుతూ...ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం జరుపుకునే పండుగ మేడే అని అన్నారు. కార్మిక హక్కుల కోసం పోరాడిన మహనీయులను స్మరించే రోజునే మేడే అని అన్నారు. నేరేడుచర్ల పట్టణంలో వచ్చే మేడేనీ ఐఎన్టీయుసి అనుబంధ యూనియన్లు అన్ని పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవ సలహాదారులు ఇంజమూరి మల్లయ్య, కోశాధికారి సందీప్,జనరల్ సెక్రటరీ కుర్రి వెంకన్న,అమరారాపు శ్రీరాములు, మహేష్,వెంకటేష్,వేణు జ్ఞానేష్ బాబు ఇతరులు పాల్గొన్నారు

# ఉచిత పశువైద్యశిబిరం నిర్వహణ



పాలకవీడుప్రజాముచ్చట: నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పాలకవీడు మండలం, రాఘవాపురం గ్రామంలోఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరంను మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, మాజీ ఎంపిపి భూక్యా గోపాల్ నాయక్ లు మార్కెట్ డైరెక్టర్ లతో కలిసి ప్రారంభించారు.వైద్య శిబిరంలో పశువైద్య సిబ్బంది గ్రామంలోని పశువులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు యెలంచేర్వు బాల్ రెడ్డి, అందే రామకృష్ణ, బండవత్ శ్రీను నాయక్, పి ఎ సిఎస్ డైరెక్టర్ కొనతం అప్పిరెడ్డి పాలకీడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుడిగ సైదులు,నాయకులు కర్నాటి నరసింహారావు,సుంకరి వెంకటేశ్వర్లు,మూడుశ్రీను నాయక్. చింత ఏసోబు.పల్లె చిన్న కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సహాయ వంట మనిషి కొరకు దరఖాస్తుల స్వీకరణ



పాలకవీడుప్రజాముచ్చట: పాలకవీడు మండలకేంద్రము లోని కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న సహాయ వంటమనిషి పోస్ట్ కొరకు మండలానికి చెందిన ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు ఏప్రిల్ 23వతేదీ లోపు తమ దరఖాస్తులను కేజీబీవీ ఎస్ఓ కార్యాలయంలో ఇవ్వాలని మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య తెలిపారు.పాలక వీడు మండలానికి చెందిన 7. వ తరగతి ఉత్తీర్ణులైన మహిళ అభ్యర్థులు అర్హులని, దరఖాస్తు ఫారంతోపాటు లేటెస్ట్ పాస్ ఫోటో, ఆధార్ కార్డు, 7 వ తరగతి మెమో, స్టడీ కండక్ట్ సర్టిఫికెట్, లతో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

# వృద్ధురాలిని చంపి.. మృతదేహంపై డ్యాన్స్.. బాలుడి పైశాచిక ఆనందం

**- హైదరాబాద్‌లోని కుషాయిగూడలో దారుణం**
**- వృద్ధురాలి మెడకు చీర బిగించి చంపిన బాలుడు**
**- మృతదేహంపై నాట్యం చేస్తూ వీడియో చిత్రీకరణ**
**- బెంగళూరులో ఉన్న స్నేహితులకు వీడియో పంపిన నిందితుడు**
**- అక్కడికి పోలీసులకు అది చేరడంతో విషయం వెలుగులోకి**

హైదరాబాద్‌లోని కుషాయిగూడలో దారుణం జరిగింది. 70 ఏళ్ల వృద్ధురాలిని అత్యంత కిరాతకంగా చంపిన 17 ఏళ్ల బాలుడు ఆమె మృతదేహంపై డ్యాన్స్ చేస్తూ వీడియో తీసుకున్నాడు. ఆపై దానిని తన స్నేహితులకు పంపాడు. నిందితుడు ప్రస్తుతం కటకటాలు లెక్కపెట్టుకుంటున్నాడు. స్థానిక కృష్ణానగర్ కాలనీలో హత్యకు గురైన వృద్ధురాలు కమలమ్మ కేసులో వెలుగులోకి వచ్చిన విస్తుపోయే విషయమిది. పోలీసుల కథనం ప్రకారం.. కమలమ్మ ఓ ఇంట్లో ఒంటరిగా నివసిస్తోంది. ఆమెకు ఉన్న రెండు షటర్లను రాజస్థాన్‌కు చెందిన ప్రకాశ్ చౌదరి, లలిత్ చౌదరికి అద్దెకిచ్చింది. రాజస్థాన్‌కే చెందిన 17 ఏళ్ల బాలుడు వారి వద్ద 8 నెలలుగా పనిచేస్తున్నాడు. అయితే, దుకాణం నిర్వహణ విషయంలో బాలుడిని తరచూ కమలమ్మ మందలిస్తోంది. కనిపించినప్పుడల్లా కసురుకుంటోంది. తనను ఎప్పుడూ కోపగించుకుంటుండటంతో కమలమ్మపై బాలుడు కక్ష పెంచుకున్నాడు. గత శుక్రవారం రాత్రి ఆమె ఇంట్లోకి చొరబడి ఆమె మెడకు చీరను బిగించి హత్య చేశాడు. ఆపై మృతదేహాన్ని ఎక్కి తొక్కాడు. అప్పటికీ అతడి కోపం చల్లారకపోవడంతో మెడను తొక్కుతూ డ్యాన్స్ చేశాడు. దీనిని వీడియో తీసి బెంగళూరులోని తన స్నేహితులకు వాట్సాప్‌లో షేర్ చేశాడు. అక్కడా వీడియో వైరల్‌గా మారడంతో అక్కడి పోలీసులు ఆరా తీశారు. ఈ ఘటన హైదరాబాద్‌లో జరిగినట్టు గుర్తించి రాచకొండ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో హత్యకేసు వెలుగులోకి వచ్చింది. కుళ్లిన స్థితిలో ఉన్న కమలమ్మ మృతదేహాన్ని సోమవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అతడు తీసిన వీడియో బయటపడింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఆమె ఒంటరి కావడంతో ఆస్తి కోసం ఎవరైనా ఈ దారుణానికి పాల్పడ్డారా? అన్న కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 1990 నుండి మన వ్యవసాయం మరో మలుపు

భారత వ్యవసాయ రంగ ప్రగతిలో జాతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, ప్రాంతీయ వ్యవసాయ విశ్వవిద్యాలయాల పాత్ర కీలకం. వాటిలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒకటి. దానిని రైతు ఉద్యమ నాయకుడు, అఖిల భారత కిసాన్ సభ మొదటి కార్యదర్శి అయిన ఆచార్య ఎన్.జి.రంగా పేరు మీద మార్పు చేసుకొన్నాం. అటువంటి అనేక మంది రైతు నాయకుల స్ఫూర్తితో, రైతు వ్యవసాయాన్ని రక్షించుకోవాలని లక్ష్యంగా పెట్టుకొన్నాం. దేశం సాధించిన హరిత, క్షీర, నీలి విప్లవాలకు దోహద పడిన మానవ వనరు–విద్య విస్తరణ పరిశోధనకు తగినట్లుగా–రూపొందించుకొంటున్నాం. దానికి జాతీయ, అంతర్జాతీయ గుర్తింపుగా అనేక పురస్కారాలు లభించాయి. స్వపరిపాలన మొదటి దశలో కేవలం 50 మిలియన్ టన్నులున్న తిండి గింజల ఉత్పత్తిని మూడు నాలుగు దశాబ్దాల కాలంలో ఐదారు రెట్లు పెంచుకోవటానికి దోహదపడ్డాం. అదే విధంగా పాలు, చేపలు, గుడ్లు, మాంసం, పండ్లు, కూరగాయల ఉత్పత్తులు పెరిగే సాంకేతికాల్ని అభివృద్ధి చేశాం. దేశం ఆహార భద్రతకు చేరగలిగిందిఅయితే, 1990 నుండి మన వ్యవసాయం మరో మలుపు తిరిగింది. కేవలం ఉత్పత్తులపై కేంద్రీకరించిన ఫలితంగా, వ్యవసాయ వనరులు దిగజారాయి. ముఖ్యంగా మన కుటుంబ వ్యవసాయానికి కీలకమైన సన్న–చిన్న కారు రైతులు ప్రతికూల స్థితికి నెట్టబడ్డారు. పర్యావరణ పరంగా,

# రెండు కూనలతో సహా చిరుత మృతిపై పవన్ కల్యాణ్ స్పందన



– ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. వేటగాళ్లు అమర్చిన ఉచ్చులో చిక్కుకొని ఓ చిరుత ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటనలో చిరుతతో పాటు దాని గర్భంలోని రెండు కూనలు కూడా మృతి చెందడం అందరినీ కలచివేసింది. ఈ దారుణ ఉదంతంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తీవ్రంగా స్పందించారు. సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు.వివరాల్లోకి వెళితే, అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం పొన్నూటిపాళెం సమీపంలోని అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉన్న పొలం గట్టుపై గుర్తుతెలియని వ్యక్తులు ఉచ్చును అమర్చారు. దురదృష్టవశాత్తు, ఆ మార్గంలో వచ్చిన ఓ ఆడ చిరుత ఆ ఉచ్చులో చిక్కుకుపోయింది. బయటపడేందుకు అది తీవ్రంగా ప్రయత్నించింది. దాదాపు 8 గంటల పాటు నరకయాతన అనుభవించిన ఆ చిరుత, చివరికి ప్రాణాలు విడిచింది. మరణించిన చిరుత గర్భంతో ఉందని, దాని కడుపులో రెండు కూనలు కూడా ఉన్నాయని, అవి కూడా చనిపోయాయని అధికారులు గుర్తించారు.ఈ హృదయ విదారక ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించారు. క్షేత్రస్థాయి నుంచి అందిన ప్రాథమిక సమాచారం, శాఖాపరమైన నివేదికలను పరిశీలించిన ఆయన, ఘటన అనంతరం సంబంధిత అధికారులు ఎలా స్పందించారనే దానిపై నివేదిక ఇవ్వాలని కోరారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలని ఆదేశిస్తూ, పీసీసీఎఫ్ (ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్) చలపతిరావును విచారణ అధికారిగా నియమించారు.అంతేకాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల వేట కోసం ఉచ్చులు వేసే వారిపై, అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా పెంచాలని పవన్ కళ్యాణ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# కవిత ఘరానా రౌడీ కాబట్టే ఢిల్లీకి వెళ్లి లిక్కర్ వ్యాపారం చేశారు: మహేశ్ కుమార్ గౌడ్

**- కేసీఆర్ మంచివాడు.. నేను రౌడీనంటూ కవిత వ్యాఖ్యలపై స్పందించిన టీపీసీసీ చీఫ్**
**- ఆమె ఘరానా రౌడీ అని మహిళలందరికీ తెలుసని వ్యాఖ్య**
**- బీఆర్ఎస్ పార్టీలో రౌడీలకు తక్కువేమీ లేదని వ్యాఖ్య**



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఘరానా రౌడీ అని, అందుకే ఢిల్లీకి వెళ్లి మద్యం వ్యాపారం చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఎద్దేవా చేశారు. తన తండ్రి కేసీఆర్ మంచివాడని, కానీ తాను అలా కాదని, రౌడీనంటూ కవిత చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు.హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కవిత, బీఆర్ఎస్ నేతలు ఎన్నో సందర్భాలలో అహంకార ధోరణిని ప్రదర్శించారని అన్నారు. తాను రౌడీని అంటూ కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలను చూశానని, కానీ ఆమె ఘరానా రౌడీ అనే విషయం ఈ రాష్ట్ర మహిళలందరికీ తెలుసని అన్నారు. ఆమె రౌడీ కాకపోతే లిక్కర్ దందా ఎలా చేస్తుందని ప్రశ్నించారు. అయినా మీ బీఆర్ఎస్ పార్టీలో రౌడీలకు తక్కువేమీ లేదని కవితను ఉద్దేశించి అన్నారు. 60 నుంచి 70 శాతం మంది రౌడీలు ఆ పార్టీలో ఉన్నారని అన్నారు.

# ఆ భగవంతుడు ఇవాళ అదే గోతిలో మిమ్మల్ని పడేశాడు: యాంకర్ శ్యామల

**- టీటీడీ కేంద్ర బిందువుగా రాజకీయ దుమారం**
**- కూటమి నేతల రాజకీయాల పట్ల నవ్వాలో ఏడ్వాలో అర్థం కావడంలేదన్న- శ్యామల**
**- ఇప్పుడు మీరు చేస్తున్న పనులేంటి? అంటూ ఫైర్**




టీటీడీ కేంద్ర బిందువుగా జరుగుతున్న రాజకీయ పరిణామాలపై వైసీపీ అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల స్పందించారు. నాటి నుంచి నేటి దాకా కూటమి నాయకులు ఆ ఏడుకొండల వాడి చుట్టూ రాజకీయాలు చేయడం చూస్తే నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. కల్తీ నెయ్యి అంటూ కల్తీ ఆరోపణలు చేసిన కల్తీ నాయకులూ... మరి ఇప్పుడు మీరు చేస్తున్న పనులేంటి? అంటూ మండిపడ్డారు. తిరుపతి వెంకన్న సన్నిధిపై డ్రోన్ తిరగడం మీ అసమర్థతకు నిలువెత్తు నిదర్శనం కాదా? తిరుపతి టిక్కెట్ కౌంటర్ లో తొక్కిసలాట జరిగి భక్తుల ప్రాణాలు పోవడం మీ నిర్లక్ష్యపు పాలనకు నిదర్శనం కాదా? నేడు తిరుపతి గోశాలలో వందలాది మూగజీవాలు ప్రాణాలు కోల్పోవడం మీ నీచపు రాజకీయాలకు నిదర్శనం కాదా? నిషేధం ఉన్నప్పటికీ వెంకన్న సన్నిధిపై విమానాలు ఎగరడం మీ చేతగానితనానికి నిదర్శనం కాదా...? కొందరు భక్తులు ఆలయం ప్రధాన ద్వారం వరకు చెప్పులు వేసుకొని వస్తున్నారు అంటే అది మీ సోయి లేని ఏలుబడికి సాక్ష్యం కాదా? అని శ్యామల ప్రశ్నాస్త్రాలు సంధించారు."అయ్యా బాబు గారూ... ఇది మీ సర్కార్ లో వెంకన్న సన్నిధిలో జరిగిన జరుగుతున్న అపరాధాల చిట్టా! 2024 ఏప్రిల్ నుంచి నేటి వరకు 191 గోవులు చనిపోతే, అబ్బే అదేం లేదు అని చెప్పిన మీ చైర్మన్ పై ఏం చర్యలు తీసుకుంటారో చెప్పగలరా? నెయ్యి నెయ్యి అంటూ గోతులు తవ్వాలని చూసిన మిమ్మల్ని ఆ భగవంతుడు ఇవాళ అదే గోతిలో మిమ్మల్ని పడేశాడు.... చెరపకురా చెడేవు అంటే బహుశా ఇదే కాబోలు బాబు గారూ" అంటూ శ్యామల ధ్వజమెత్తారు. ఈ మేరకు సోషల్ మీడియాలో తన పోస్టుకు సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్, ఐ–టీడీపీలను ట్యాగ్ చేశారు.

# పీవోకేపై పాకిస్థాన్‌కు భారత్ గట్టి కౌంటర్

**- కశ్మీర్ తమ జీవనాడి అన్న పాకిస్థాన్ ఆర్మీ చీఫ్**
**- పాక్ ఆర్మీ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై ధీటుగా స్పందించిన భారత్**
**- విదేశీ భూభాగం పాకిస్థాన్‌కు జీవనాడి ఎలా అవుతుందని ప్రశ్న**

చట్టవిరుద్ధంగా ఆక్రమించుకున్న భూభాగాన్ని ఖాళీ చేయడమే కశ్మీర్‌తో పాకిస్థాన్‌కు ఉన్న ఏకైక సంబంధమని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. కశ్మీర్ తమకు జీవనాడి అంటూ పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై భారత్ గట్టిగా స్పందించింది. విదేశీ భూభాగం పాకిస్థాన్‌కు జీవనాడి ఎలా అవుతుందని ప్రశ్నించింది. కశ్మీర్ భారత భూభాగమని తేల్చి చెప్పింది.పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ మాట్లాడుతూ, కశ్మీర్ విషయంలో తమ వైఖరి సరైనదేనని అన్నారు. కశ్మీర్ ను ఎప్పటికీ మర్చిపోలేమని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై భారత్ పై విధంగా స్పందించింది.పాక్ ఆక్రమిత కశ్మీర్ లేకుండా జమ్ము కశ్మీర్ అసంపూర్ణమని గతంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాకిస్థాన్ అక్కడ ఉగ్రవాద శిక్షణ శిబిరాలు నిర్వహిస్తోందని ఆరోపించారు. పాకిస్థాన్‌కు పీవోకే విదేశీ భూభాగమే అవుతుందని, అందుకే ఆ ప్రాంతంలో ఉగ్రవాద కార్యకలాపాలు సాగిస్తోందని అన్నారు.